క్లుప్తంగా

జగనన్న చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి


హాలహర్విలో మాట్లాడుతున్న నారాయణస్వామి

హాలహర్వి/హొళగుంద: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు, మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి సూచించారు. 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమంలో భాగంగా పార్టీ మండలాల అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో శనివారం హాలహర్వి, క్షేత్రగుడి, హొళగుంద గ్రామాల్లో వేర్వేరుగా సమావేశమయ్యారు. ఆయా సమావేశాల్లో నారాయణస్వామి మాట్లాడుతూ జగనన్న అవినీతికి తావు లేకుండా పాలన సాగిస్తున్నాడని, ఎన్నికల హామీలను దాదాపు 95 శాతానికి పైగా నెరవేర్చాడని ప్రజలకు వివరించాలన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా పేదలకు పథకాలు అందిస్తున్న జగనే మరోసారి రావాల్సిన అవసరముందని ప్రతి ఇంటికి వెళ్లి చెప్పాలన్నారు. ఆయా సమావేశాల్లో హాలహర్వి, ఆలూరు ఎంపీపీలు నెట్టికంటమ్మ, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం


ఉపాధ్యాయులకు సన్మానం చేస్తున్న దృశ్యం

మద్దికెర: విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దినపుడే సార్థకత వస్తుందని ఎంపీడీఓ నరసింహమూర్తి, ఎంఈఓ రంగస్వామి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సత్తార్‌లను శనివారం సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవేంద్రప్ప, ఉపాధ్యాయులు ఆంజనేయులు, విశ్వనాథ్ పాల్గొన్నారు.

పనుల పరిశీలన

మద్దికెర: మండల కేంద్రంలో కొనసాగుతున్న రైతు భరోసా కేంద్రం, సచివాలయాల నిర్మాణాలను జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్‌రెడ్డి శనివారం పరిశీలించారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఆయన వెంట మార్కెట్ యార్డు డైరెక్టర్ భద్రయ్య, సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వరెడ్డి, మంజునాథ్‌రెడ్డి ఉన్నారు.

ఉన్నతంగా ఎదగాలి


విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ప్రిన్సిపాల్

మద్దికెర: విద్యార్థులు బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని ప్రిన్సిపాల్ సవిత సూచించారు. అస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రాంలో భాగంగా స్థానిక ఆదర్శ పాఠశాలలో గతేడాది పదవ తరగతి పరీక్షల్లో రాణించిన విద్యార్థులకు శనివారం ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోవిందరెడ్డిలు పాల్గొన్నారు.

పెద్దనేలటూర్‌లో ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్

గోనెగండ్ల: ఈనెల 14 నుంచి పెద్దనేలటూర్ గ్రామంలోని హైస్కూల్‌లో జిల్లా స్థాయి ఓపెన్ క్రికెట్(టెన్నిస్ బాల్) టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు లక్ష్మణ్, రాజు, వీరు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుడు నాగమునయ్య జ్ఞాపకార్థం ఎంపీయూపీ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఎంట్రీ ఫీజు రూ.500 చెల్లించి జట్ల పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. విజేతలకు మొదటి బహుమతి రూ.15 వేలు, రెండవ బహుమతి రూ.10 వేల నగదు అందజేయనున్నట్లు తెలిపారు. వివరాలకు 9381594307, 6303615845 సంప్రదించాలన్నారు.

అభ్యసనా సామర్థ్యాలు పెంచాలి


విద్యార్థినులతో డాక్టర్ వేణుగోపాల్

దేవనకొండ: విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలు పెంచాలని సమగ్ర శిక్షా ప్రాజెక్ట్ అసిస్టెంట్ కో–ఆర్డినేటర్ డాక్టర్ వేణుగోపాల్ సూచించారు. శనివారం స్థానిక కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులతో సెల్ఫీ దిగి వారిని ప్రోత్సహించారు. నాడు-నేడు పనులను త్వరగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జీసీడీఓ సునీత, హెచ్‌ఎం మధుసూదన్‌శర్మ, ఎంఈఓ–1 తిమ్మారెడ్డి, ఎంఈఓ–2 విజయనిర్మలదేవి పాల్గొన్నారు.

ఉపాధి పనులు చూపండి

ఆలూరు: ఉపాధి పనులు చూపి వలసలను అరికట్టాలని ఏపీడీ పక్కీరప్ప ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. హొళగుంద మండలం సులువాయి గ్రామంలో శనివారం గ్రామస్తులు, మేటీలు, ఏపీఓ, టీసీ, ఈసీ, ఎఫ్ఏలు తదితరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రణాళికలు రూపొందించుకుని కూలీలకు పనులు కల్పించాలన్నారు.

ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి


ఎమ్మిగనూరులో బీపీ చెక్ చేయించుకుంటున్న ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి.


బీపీ చెక్ చేసుకుంటున్న ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి

● ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి

నందవరం: ప్రభుత్వం ఏర్పాటు చేసే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ప్రజలకు సూచించారు. శనివారం మండలంలోని నాగలదిన్నె గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఆయన బీపీ చెక్ చేయించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యకంపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. అందులో భాగంగానే ఫ్యామిలీ డాక్టర్, 104, 108 అంబులెన్స్, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, సురక్ష శిబిరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఆరోగ్య సురక్ష కిట్లు, వృద్ధులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. డాక్టర్లు చంద్రకాత్ యాదవ్, సౌజన్యలత, లక్ష్మీసౌందర్య, చిన్నపిల్లల వైద్య నిపుణులు రామచంద్రుడు, సర్జరీ స్పెషలిస్టు రామచంద్రయ్య ప్రజలకు వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంతరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు శివారెడ్డిగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పేట శ్రీనివాసరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చాంద్‌బాషా, సర్పంచ్ బి.లక్ష్మి, తహసీల్దార్ నిత్యానందరాజు, ఎంపీడీఓ దశరథ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

శివన్న నగర్‌లో..

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని శివన్న నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కెఎస్ రఘు, కమిషనర్ గంగిరెడ్డిలతో కలిసి వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. స్థానిక వైద్యులతో పాటు పలువురు స్పెషలిస్ట్ డాక్టర్లు హాజరై ప్రజలకు వైద్య సేవలు అందించారు. బీపీ, షుగర్, రక్త పరీక్షలు చేసి వ్యాధులను గుర్తించి మందులు అందజేశారు. కొందరికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. మెరుగైన వైద్యం అవసరమైన వారిని కర్నూలుకు రెఫర్ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నజీర్‌అహమ్మద్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బుట్టా రంగయ్య, అధికార ప్రతినిధి సునీల్‌కుమార్, టౌన్ బ్యాంక్ చైర్మన్ యుకె రాజశేఖర్, మున్సిపల్ డీఈలు నీరజ, ఆర్‌ఓ బేబి, కౌన్సిలర్లు శివప్రసాద్, అంపమ్మ, రామాంజనమ్మ, వినయ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్ల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ వేణుగోపాల్, సర్పంచ్ హైమవతితో కలిసి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ కోఆప్షన్‌మెంబర్ బందెనవాజ్ పరిశీలించారు. అనంతరం డాక్టర్లు కార్తీక్, అపర్ణ, విజయవాణి ప్రజలకు వివిధ రకాల పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ నాగేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు మనోహర్ రెడ్డి, ఉస్మాన్, పద్మనాభం, నదిమూల్లా, మాబువలి పాల్గొన్నారు.


గోనెగండ్లలో వైద్య సేవలందిస్తున్న డాక్టర్లు


ఎమ్మిగనూరులో నడవలేని వ్యక్తిని వీల్‌చైర్‌లో శిబిరానికి తీసుకొస్తున్న వలంటీర్లు

ప్రజారోగ్యం ప్రభుత్వ లక్ష్యం


రామళ్లకోట హెల్త్ క్యాంప్‌లో ఈసీజీ పరీక్షల సేవలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

వెల్దుర్తి: ప్రతి ఒక్కరి ఆరోగ్యం బాగుండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. శనివారం మండల పరిధిలోని రామళ్లకోట గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆమె పరిశీలించారు. రామళ్లకోట, గోవర్ధనగిరి పీహెచ్‌సీల వైద్యాధికారులు భువనతేజ, శ్రీధర్ రెడ్డి, స్పెషలిస్టు డాక్టర్లు భరత్, వెంకటేశ్‌నాయక్, కంటి వైద్యులు కవిత హాజరై ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీపీ చెక్ చేయించుకున్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసకుమార్, ఎంపీడీఓ శ్రీనివాసరావ్, సర్పంచ్ నిర్మల, తహసీల్దార్ శివరాముడు, రామళ్లకోట మాధవస్వామి, రాధా కృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి, మాలిక్‌బాషా, బీటీ నాయుడు, శేషయ్య పాల్గొన్నారు.

చుంచు ఎర్రగుడిలో..

కృష్ణగిరి: మండలంలోని చుంచు ఎర్రగుడిలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ మహాదేవమ్మ, ఎంపీపీ–2 రాజేష్, భీమిరెడ్డి, గిడ్డయ్యతో కలిసి ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. వైద్య శిబిరంలో 210 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినట్లు వైద్యాధికారి ప్రదీప్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విశ్వమోహన్, ఈఓఆర్డీ మురళీమోహన్, వీఆర్వో మద్దిలేటి, వైఎస్సార్‌సీపీ నాయకులు, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రాంపల్లిలో..

తుగ్గలి: మండల పరిధిలోని రాంపల్లిలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సర్పంచ్ మనీంద్ర, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ నాగభూషణరెడ్డి ప్రారంభించారు. కర్నూలు నుంచి వచ్చిన వైద్య నిపుణులు సంతోష్, దామోదర్‌తో పాటు స్థానిక వైద్యులు మినాజ్‌పాషా, ప్రవీణ్, ఆప్తాలిక్ అసిస్టెంట్ వెంకటేష్‌నాయక్ రోగులను పరీక్షించారు. ఎంపీడీఓ సావిత్రి వైద్య శిబిరాన్ని పరిశీలించి వైద్య సేవలపై ఆరా తీశారు. ఆర్ఐ సుధాకరరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రాజునాయక్, మనోహర్, వీఆర్వో శీను, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కర్నూలు ఆసుపత్రికి సిఫార్సు చేశారు

నా కూతురికి ఆరోగ్యం బాగోలేదు. ఊళ్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో డాక్టర్లు పరీక్షించి కర్నూలుకు రెఫర్ చేశారు. తప్పనిసరైతే అక్కడే పాపకు ఆపరేషన్ చేస్తామన్నారు.

– శివమ్మ, రాంపల్లి


ఐసీడీఎస్ స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ డాక్టర్‌కంగాటి వెంకటరామిరెడ్డి


రాంపల్లి వైద్య శిబిరంలో చిన్నారికి వైద్య పరీక్షలు చేస్తున్న జనరల్ సర్జన్ సంతోష్

జగనన్న వైద్య శిబిరాలకు విశేష స్పందన

ఆలూరు రూరల్: ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం శ్రీకారం చుట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన వస్తోంది. ప్రజల ముంగిటే వైద్య సేవలు అందిస్తుండటంతో శిబిరాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. శనివారం మండలంలోని ఎం.కొట్టాల గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 320 మంది రోగులకు వైద్యులు శివకుమార్, శాంతి, సుస్మిత, గుల్జాన్, సూపర్‌వైజర్లు అంద్రూస్, కళావతి, బాషా, ల్యాబ్ టెక్నీషియన్ పురుషోత్తం, వైద్యారోగ్య సిబ్బంది వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు.

నేమకల్లులో..

చిప్పగిరి: మండలంలోని నేమకల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. 575 మంది వివిధ ఆరోగ్య సమస్యలకు వైద్య సేవలు పొందారు. పలువురు వైద్యులు ప్రజలకు వైద్యం చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కొండయ్య, తహసీల్దారు లక్ష్మీనారాయణ, మెడికల్ ఆఫీసర్ జమీల్ అహమ్మద్, పంచాయతీ కార్యదర్శి బాలన్న పాల్గొన్నారు.

బిణిగేరిలో వైద్య శిబిరం

ఆస్పరి: మండలంలోని బిణిగేరి గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. 270 మందికి వైద్య సేవలు అందించినట్లు డాక్టర్ రఘురామిరెడ్డి తెలిపారు. డాక్టర్ దుర్గాబాయి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేషు, పంచాయతీ కార్యదర్శి నాగమణి పాల్గొన్నారు.

చెల్లెలచెలిమలలో..

దేవనకొండ: మండలంలోని చెల్లెలచెలిమల గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యులు కళ్యాణ్, హత్తావుల్లా, చంద్రశేఖర్ పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఇద్రూష్‌బాషా, సీహెచ్‌ఓ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చిన్నహ్యాట గ్రామంలో..

హొళగుంద: మండల పరిధిలోని చిన్నహ్యాట గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. హొళగుంద, గజ్జహళ్లి పీహెచ్‌సీ వైద్యులు న్యూటన్, రాధమ్మ, కర్నూలు మెడికల్ కాలేజ్ జనరల్ సర్జన్ కర్ణకుమార్, ఆదోని మధు హాస్పిటల్ గైనకాలజిస్ట్ మౌనిక హాజరై 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.




ఎం.కొట్టాల గ్రామంలో రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు, వైద్యం చేయించుకోవడానికి వచ్చిన ప్రజలు, బిణిగేరిలో వైద్యశిబిరానికి హాజరైన ప్రజలు

విద్యారంగానికి మొదటి ప్రాధాన్యం


బాలికల పాఠశాలలో వంట ఏజెన్సీ మహిళలకు వంట పాత్రలు అందజేస్తున్న ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి

● ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి

ఎమ్మిగనూరుటౌన్: విద్యా రంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మొదటి ప్రాధాన్యం ఇస్తున్నారని ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం పట్టణంలోని ఎంఎస్ బాలికల జెడ్పీ ఉన్నత పాఠశాలలో వంట ఏజెన్సీ మహిళలకు వంట పాత్రలు, ప్రాథమిక పాఠశాలలకు స్పోర్ట్స్ కిట్లను అందజేసి మాట్లాడారు. నాడు-నేడు ద్వారా కోట్లాది రూపాయాలు ఖర్చు చేసి పాఠశాలల్లో మౌలిక సదుపాయాలతో పాటు భవన నిర్మాణాలు చేపట్టి కార్పొరేట్‌కు దీటుగా తయారు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు. మారుతున్న కాలంతో పోటీ పడేందుకు ట్యాబ్‌లు, డిజిటల్ క్లాస్ రూంలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల చదువులకు ఆర్థిక ఇబ్బందులు పడకూడదని అమ్మఒడి, వసతి దీవెన, విదేశీ విద్యాదీవెన, పోషకాహారం అందించేలా జగనన్న గోరుముద్ద లాంటి ఎన్నో పథకాలతో ఆర్థిక సాయం అందించి విద్యాభివృద్ధికి బంగారు బాటలు వేస్తున్నారన్నారు. వాటిని ఉపయోగించుకుని చదువులో రాణించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ మధుసూదన్ రాజు, హెచ్‌ఎం కృష్ణమూర్తి, వీవర్స్ కాలనీ హైస్కూల్ హెచ్‌ఎం నాగభూషణ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీదేవితోనే దళితుల సంక్షేమం

పత్తికొండ రూరల్: ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవితోనే దళితుల సంక్షేమం సాధ్యమని పందికోన గ్రామ వైఎస్సార్‌సీపీ దళిత నాయకులు వెంకటేశ్వర్లు, అడివప్ప అన్నారు. శనివారం స్థానిక పబ్లిక్ రీడింగ్‌రూం ఆవరణంలో వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేను తాము అడ్డుకున్నామని కొన్ని పత్రికలు వక్రీకరించాయన్నారు. వైఎస్సార్‌సీపీకి చెందిన తాము ఎమ్మెల్యేకు సాదరంగా స్వాగతం పలికితే అడ్డుకున్నామని ప్రచారం చేయడం సరికాదన్నారు. దళిత కాలనీలో మౌలిక సదుపాయాలను కల్పించాలని విన్నవించడాన్ని అసత్య ప్రచారం చేయడం తగదన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఎలాంటి కుల, మత, వర్గ విభేదాలు లేకుండా ఎక్కడా వివక్షకు తావులేకుండా పారదర్శకంగా అన్ని పథకాలు అందుతున్నాయన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ దళిత నాయకులు సుధాకర్, వెంకట్, దేవ, రాజు, రాజ్‌కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పందికోన గ్రామ వైఎస్సార్‌సీపీ దళిత నాయకులు

ప్రతిఇంటికీ సంక్షేమ ఫలాలు

నందవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ప్రతిఇంటికీ సంక్షేమ ఫలాలు అందాయని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సీనియర్ నేత ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని 2, 3 వార్డులలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని వివరిస్తూ సంక్షేమ క్యాలెండర్‌ను అందజేశారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారినికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు శివారెడ్డిగౌడ్, జెడ్పీటీసీ నిఖిల్ చక్రవర్తి, సర్పంచ్ తోట సావిత్రి, ఎంపీటీసీ బసమ్మ, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు రమేశప్పగౌడ్, భీమన్న గౌడ్, నాగరాజు, చాంద్‌తాత, ఎంపీడీఓ దశరథ రామయ్య పాల్గొన్నారు.


మహిళల సమస్యలను తెలుసుకుంటున్న జగన్‌మోహన్‌రెడ్డి

20 లోపు ఈకేవైసీ పూర్తి చేయండి

మద్దికెర: ఖరీఫ్ పంట నమోదుకు ఈనెల 20వ తేదీ లోపు ఈకేవైసీ పూర్తి చేయాలని ఏఓ రవి అన్నారు. శనివారం స్థానిక ఆర్బీకేలలో విత్తన పంపిణీ పరిశీలించారు. అనంతరం వీఏఏలతో మాట్లాడుతూ ఈకేవైసీ చేయని రైతుల వివరాలు తెలుసుకొని ఆయా వలంటీర్ల ద్వారా సమాచారమిచ్చి పూర్తి చేయాలన్నారు.

ఉరివేసుకుని రైతు ఆత్మహత్య


జయరాముడు (ఫైల్)

ఆలూరు రూరల్: అప్పుల బాధ తాళలేక రైతు జయరాముడు (55) చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బంధువులు తెలిపిన వివరాలు.. మండలంలోని అంగసకల్ గ్రామానికి చెందిన జయరాముడుకు 6.91 ఎకరాల పొలం ఉంది. మరో పది ఎకరాల పొలం కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. పెట్టుబడుల నిమిత్తం చేసిన రూ.5.90 లక్షలు ఎలా తీర్చాలో తెలియక శనివారం తెల్లవారుజామున పొలంలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని ఆలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య ఉచ్చీరమ్మ ఆరుగురు కుమార్తెలు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తిరుపాల్ నాయక్ తెలిపారు.

జాప్ నూతన కమిటీ

హాలహర్వి: జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(జాప్) మండల కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నరేష్‌యాదవ్, కార్యదర్శి సునీల్‌కుమారి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడిగా ఎం.ఉమాపతి, ప్రధాన కార్యదర్శిగా బి.జనార్దన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం.వీరేష్, సెక్రటరీగా పుల్లయ్యశెట్టి, కమిటీ సభ్యులుగా మల్లికార్జున, నాగరాజులను ఎన్నుకున్నారు.

16న వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం

ఆలూరు: ఈనెల 16న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ముఖ్య నాయకులతో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సమావేశం కానున్నట్లు పార్టీ నియోజకవర్గ కార్యాలయం శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది.

రైతులు సహకరించాలి

నందవరం: భూముల రీ సర్వేకు రైతులు సహకరించాలని తహసీల్దార్ నిత్యానందరాజు కోరారు. శనివారం మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామంలో సర్పంచ్ లక్ష్మి ఆధ్వర్యంలో రైతులతో సమావేశమయ్యారు. రికార్డుల ఆధారంగా రైతులకు భూములు పంపిణీ చేస్తామన్నారు.

బుడగ జంగాల అభివృద్ధికి కృషి చేస్తా


సీసీ రోడ్ల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి


కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్లు

● ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

వెల్దుర్తి: బుడగ జంగాల అభివృద్ధికి కృషి చేస్తానని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. మండల కేంద్రంలోని చెరుకులపాడు నారాయణరెడ్డి నగర్ పరిధిలో ఉన్న బుడగ జంగాల కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ రోడ్లను ఆమె శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ తాను గెలిచిన వెంటనే పలుమార్లు కాలనీని సందర్శించానన్నారు. బుడగ జంగాల సమస్యలను తెలుసుకుని రూ.22 లక్షలతో రహదారి, మురుగు కాలువలు, వీధి స్తంభాలు ఏర్పాటు చేయించానన్నారు. కరోనా మహమ్మారితో కొంతకాలం అభివృద్ధి పనులు ఆపాల్సి వచ్చిందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గుర్తించిన సమస్యల పరిష్కారానికి విడుదలయ్యే రూ.20 లక్షలతో సీసీ రోడ్లు పూర్తి చేయించి ఈరోజు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్‌లోనూ కాలనీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం ఇస్తున్న చేయూతను అందిపుచ్చుకుని అన్ని రంగాల్లో రాణించాలని బుడగ జంగాలు, దళితులకు సూచించారు. అలాగే వెల్దుర్తి మండల కేంద్రాన్ని కూడా ఎంతో అభివృద్ధి చేశానన్నారు. రూ.కోట్లు ఖర్చు చేసిన కృష్ణగిరి రిజర్వాయర్ నుంచి తాగునీరు సరఫరా చేశామన్నారు. అధునాతన సామాజిక ప్రభుత్వ ఆసుపత్రి భవనం, డాక్టర్ల, సిబ్బంది నియామకం, రామళ్లకోట డబుల్‌రోడ్డు, బ్రిడ్జ్ వెడల్పు, చెరువులకు నీరు, పలు కాలనీలలో పదుల సంఖ్యలో సీసీ రోడ్లు, వివిధ రకాల భవనాల నిర్మాణం పూర్తి చేశామన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశయ సాధనకు తన కృషికి నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు అందిస్తున్న సహకారంతోనే ఇదంతా సాధ్యమయ్యిందన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యేకు ఆయా కాలనీల వాసులు పూల స్వాగతం పలికారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మన రవిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సుంకన్న, సర్పంచ్ ముత్యాల శైలజ, వెంకట్‌నాయుడు, ఆరిఫ్, విభూది బాలు, సుంకన్న, జమ్మన్న, రాముడు, భూషి,రాజు, తహసీల్దార్ శివరాముడు, పీఆర్ ఏఈ సురేంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్తం

నిధులు విడుదల చేయాలి

హాలహర్వి: పాఠశాలల నిర్వహణకు నిధులు విడుదల చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) జిల్లా గౌరవాధ్యక్షులు మజహర్‌బాషా డిమాండ్ చేశారు. శనివారం ఆయన విరుపాపురం కన్నడ పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి మాట్లాడారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

నందవరం: లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీఓ దశరథ రామయ్య సూచించారు. శనివారం ముగతి గ్రామంలోని జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు.

రైతులను ఆదుకోండి

ఆలూరు: కరువుతో అల్లాడుతున్న రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో శనివారం సీనియర్ నాయకుడు రాధాకృష్ణ సమక్షంలో ఈనెల 9 వ తేదీ నుంచి వేదావతి నదిపై ప్రాజెక్టు నిర్మాణం, పనులు వల్ల రైతులకు ప్రయోజనాలు అంశాలపై తలపెట్టిన పాదయాత్ర కార్యక్రమంపై సమావేశమయ్యారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

డిపాజిట్ల పెంపుతో బ్యాంక్ అభివృద్ధి

ఎమ్మిగనూరుటౌన్: టౌన్‌బ్యాంక్‌లో డిపాజిట్లను పెంచేందుకు ఖాతాదారులు, పాలకవర్గ సభ్యులతో పాటు సిబ్బంది కృషి చేయాలని బ్యాంక్ చైర్మన్ యుకె రాజశేఖర్ సూచించారు. శనివారం బ్యాంక్ కార్యాలయంలో పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంక్ సీఈఓ గంగాధర్, డైరెక్టర్లు మహానందయ్య శెట్టి, బుడ్డప్ప, రజాక్, వడ్డె రంగన్న పాల్గొన్నారు.

ఐదుగురికి గాయాలు

ఆదోనిఅర్బన్: మండలంలోని విరుపాపురం రోడ్డులో ఆటోను లారీ ఢీకొన్న ప్రమాదంలో ఐదుగురికి గాయాలయ్యాయి. బాధితులు తెలిపిన వివరాలు.. గోనబావి గ్రామానికి చెందిన వాణి, శశికళ, రుక్మిణి, రంగమ్మ, విరుపాపురం గ్రామానికి చెందిన యల్లప్ప ఆదోని నుంచి స్వగ్రామానికి ఆటోలో వెళ్తుండగా ఎదురుగా వచ్చిన లారీ ఢీకొంది. గాయపడిన ఐదుగురిని 108 అంబులెన్స్‌లో ఆదోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం గోనబావికి చెందిన వాణి, శశికళ, విరుపాపురం యల్లప్పను కర్నూలుకు రెఫర్ చేశారు.